# కర్నూలు । నంద్యాల వార్త

11 నవంబర్ 2025 మంగళవారం పేజీలు 4


## హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు కోసం.. భూమి గుర్తించండి

**: మంత్రి టీజీ భరత్**

**కర్నూలు, హాస్పిటల్ నవంబర్ 10: ప్రభాతవార్త**

కర్నూలు నగరంలోని ఏ, బి, సి క్యాంపుల్లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు కోసం తగిన భూమిని గుర్తించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ అంశంపై జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్‌తో కలిసి సంబంధిత శాఖాధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా అనువైన స్థలాన్ని గుర్తించాలని



సూచించారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఆర్డీవో సందీప్ కుమార్, ఆర్అండ్‌బి ఈఈ సునీల్ రెడ్డి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి అచ్చెన్నాయుడుకు ఘన స్వాగతం..

**: వాణిజ్య పైలట్ల శిక్షణ కోసం ఎఫ్‌టిఓ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి**

**కర్నూలు, నవంబర్ 10, ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కింజరాపు జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. స్థానిక మౌర్య ఇన్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పూలమొక్కను అందజేసి మంత్రిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మరియు తెదేపా శ్రేణులు మంత్రిని ఘనంగా స్వాగతించారు. కర్నూలు విమానాశ్రయంలో వాణిజ్య పైలట్ల శిక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న విమాన శిక్షణ సంస్థ (ఎఫ్‌టిఓ) నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనను న్నారు. అనంతరం జిల్లాలో రైతు సమస్యలు, పంట పరిస్థితులు, సాగునీటి అవసరాలు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. జిల్లా ప్రజలు, నాయకులు ఈ పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, డీసీఎంఎస్ చైర్మన్ మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# చెలరేగుతున్న.. గ్రావెల్ మాఫియా..!

- కూటమి నాయకుల ముఖ్య అనుచరులే దందాలు
- నియోజకవర్గాల్లో అక్రమ తవ్వకాలు
- పైసా ఖర్చు లేకుండా లక్షల్లో సంపాదన
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం





**అక్కడ ముందు రోజు కనిపించిన కొండ మరుసటి రోజుకు ఆకారం మారిపోతోందట. రాత్రికి రాత్రే విచ్చలవిడిగా జరుపుతున్న అక్రమ తవ్వకాలతో కొన్ని కొండలకు బోడి గుండ్లు అవుతుంటే.. మరికొన్ని అసలు మాయమైపోతున్నాయి. ఎవరు అలా చేస్తున్నారంటే.. అన్ని వేళ్ళు కూటమి నాయకుల వైపే చూపిస్తున్నాయి. ఏ జిల్లాలో జరుగుతోందా.. తంతు? ఏ స్థాయిలో ప్రకృతి సంపద లూటీ అవుతోంది? ఉమ్మడి కర్నూలు జిల్లాలో కొండలకు బోడిగుండ్లు అవుతున్నాయి. ప్రకృతి రమణీయతకు కేరాఫ్ ఉండే ఎర్రమట్టి కొండల్ని గ్రావెల్ కోసం తొలిచి పారేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే.. ఒకప్పుడు ఇక్కడ కొండ ఉండేదని చెప్పుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని మాట్లాడుకుంటున్నారు స్థానికంగా. గ్రావెల్ మాఫియాకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండటంతో..... చెలరేగిపోతున్నట్టు చెప్పుకుంటున్నారు. వ్యవహారం మొత్తం కూటమి నాయకుల ప్రధాన అనుచరుల కనుసన్నల్లోనే జరుగుతోందన్నది లోకల్ టాక్. ఇన్నాళ్ళు ఇసుక అక్రమాలకు పాల్పడిన కింది స్థాయి నేతలు ఇప్పుడు భారీ వర్షాల కారణంగా నదులు నిండుగా ప్రవహిస్తుండటంతో ఆ దారి మూసుకుపోయి ఇక కొండల మీద పడ్డట్టు తెలుస్తోంది. నాయకులు పేర్లు పైకి రాకున్నా మండలాల్లో వాళ్ళ ముఖ్య అనుచరులు చేస్తున్న దందాలు పైకి తెలియకుండా ఉంటాయా..? అన్నది ఎక్కువ మంది డౌట్.**

జిల్లా పరిధిలోని ఆదోని డివిజన్ పరిధిలో, ఎమ్మిగనూరు గ్రామీణ ప్రాంతాలతో పాటు , మంత్రాలయం, కోడుమూరు,కర్నూలు ఆలూరు నియోజకవర్గాల్లో గ్రావెల్ మాఫియా యధేచ్ఛగా చెలరేగుతోందట. అక్రమ రవాణాకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉంటున్నా యంటున్నారు. ఈ రకంగా.. తిలా పాపం తలాపిడికెడు అన్నట్టు కూటమి పార్టీలకు చెందిన నాయకుల అనుచరులు ఆయా నియోజకవర్గాల్లో ప్రకృతి వనరుల్ని దోచేస్తున్నా... ప్రశ్నించే వాళ్ళు లేకుండా పోయారన్న టాక్ నడుస్తోంది. అంతా అధికార పార్టీ నేతలే కావడంతో.. మైనింగ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ కూడా చూసీ చూడనట్లు వదిలేస్తున్నారట. కొన్ని మండలాల్లో అక్రమ తవ్వకాలకు సంబంధించి అడపా దడపా నమోదైన కేసుల్ని కూడా పోలీసులు ఫ్రీజ్ లోనే ఉంచారంటే రాజకీయ వత్తిళ్ళు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నది పరిశీలకుల మాట. జిల్లాలో రియల్ ఎస్టేట్ తో పాటు, పరిశ్రమలు, గృహ నిర్మాణాలకు కోసం గ్రావెల్ డిమాండ్ భారీగా ఉంది. దీంతో ప్రభుత్వంలో పట్టున్న వాళ్ళు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నా నియంత్రించే దిక్కు లేకుండా పోతోంది. అర్ధరాత్రి, అపరాత్రి అని లేకుండా జరుపుతున్న త్రవ్వకాల్ని పట్టించుకునే వాళ్ళు కరవయ్యారు. రాత్రి సమయాల్లో అడ్డగోలు తవ్వకాలు జరుపుతుండటంతో.. తెల్లారి వాటిని చూసిన వాళ్ళు ముక్కున వేలేసుకుంటున్నారు. జిల్లాలోని నాయకులు కొందరికి ప్రత్యక్షంగా, మరికొందరికి పరోక్షంగా ఈ అక్రమ గ్రావెల్ దందాతో సంబంధాలున్నాయని చెప్పుకుంటు న్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి నియోజకవర్గాల్లో జరుగుతున్న గ్రావెల్ దందాపై నిఘా ఉంచి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :**

## చట్టపరంగా న్యాయం

**– ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు, నవంబర్ 10, ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి వినిపించారు. మొత్తం 99 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదుదారుని వ్యక్తిగతంగా కలసి వివరాలు తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదుల్లో ఉద్యోగ మోసాలు, ఆస్తి వివాదాలు, ఆర్థిక మోసాలు, కుటుంబ వివాదాలు, దొంగతనాలు వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయి. ఉద్యోగం పేరుతో డబ్బులు తీసుకొని మోసం చేసిన వారు, బంగారం స్కీమ్ మోసాలు, బాడుగ చెల్లించకపోవడం, కుటుంబ సభ్యుల వేధింపులు, వాహన దొంగతనాల వంటి ఘటనలపై బాధితులు ఎస్పీకి ఫిర్యాదులు అందజేశారు. అన్ని ఫిర్యాదులను చట్టబద్ధంగా పరిశీలించి, బాధితులకు న్యాయం చేయాలని, పోలీసు అధికారులు వేగంగా స్పందించి విచారణ పూర్తి చేయాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటిస్తూ, ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా పరిగణిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల కడుపు.. కొడుతున్న కేటుగాళ్లు..!

**: గిరిజన హాస్టల్ బియ్యం స్వాహా .. తూకం వేస్తుండగా పట్టుకున్న ప్రజలు**

**పేద విద్యార్థులకు ఉన్నతవిద్యను అందించడం కోసం ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలను ఏర్పాటు చేసింది. విద్యార్థులకు వసతితో పాటు భోజనం సౌకర్యాన్ని కల్పిస్తోంది. తాండాలలోని పిల్లలకు వసతి కల్పించడం కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాలలో అవినీతి రాజ్యమేలుతోంది. హాస్టల్‌లో ఉన్న విద్యార్థినీ లకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించడం కోసం నిధులు కేటాయి స్తారు. ప్రతి నెల అవసరమైన బియ్యాన్ని అందించడంతో పాటు కూరగాయలు, పప్పు దినుసులకు అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నారు. అయితే ఆచరణలో మాత్రం గిరిజన సంక్షేమ హాస్టల్ లో మాయమవుతున్న బియ్యంపై ..**

**ప్రభాతవార్త కథనం.**



**ప్యాపిలి నవంబర్10 ప్రభాతవార్త:**

మండలంలోని ప్యాపిలి.. సీతమ్మ తండాలోని గిరిజన హాస్టల్లో బియ్యం తరలిస్తుండగా గ్రామ ప్రజలు పట్టుకున్నారు. హాస్టల్ లోనే బియ్యం కొనుగోలు దారులు తూకం వేస్తుండగా పట్టుకొని వారిని తరిమివేశారు. గిరిజన హాస్టల్ లో విద్యార్థినిలు కడుపు కొట్టి ప్రభుత్వ అందిస్తున్న బియ్యాన్ని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన హాస్టల్ కు వార్డెన్ ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియడం లేదని చెప్పుతున్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహం నుండి ఇప్పటికే బస్తాలు బస్తాల బియ్యం అమ్ముకుంటున్నారని ప్రజలు పేర్కొన్నారు. విద్యార్థి నీల కోసం వచ్చిన ఇస్తున్న బియ్యాన్ని వ్యాపారులకు విక్రయించి పిల్లలకు చాలీచాలని విధంగా అన్నాన్ని వడ్డిస్తున్నారు. హాస్టల్ వార్డెన్ ను అడగలేని విద్యార్థీనీలు అర్ధాకలితో అలమటిస్తున్నారు. హాస్టల్ ను పర్యవేక్షించాల్సిన అధికారుల అడ్రసు కనిపించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులుస్పందించి హాస్టల్ బియ్యాన్ని స్వాహా చేస్తున్న కేటుగాళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు...

## అంగన్వాడి సెంటర్ లో.. అస్వస్థకు గురి అయిన చిన్నారులు

**: సిబ్బందిపై ఆక్రోషం వ్యక్తం చేసిన సబ్.**

2లో



## ఇంప్రాపర్ రెడ్రెస్సల్ ఉండకూడదు - కలెక్టర్ డా. ఏ. సిరి

**: అర్జిదారుడితో జిల్లా అధికారి స్వయంగా మాట్లాడి ఎండార్స్మెంట్ ఇవ్వాలి ..**

**: పిజిఆర్ఎస్ లాగిన్ లోకి వచ్చిన అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడాలి**



**కర్నూలు, నవంబర్ 10, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్-పిజిఆర్ఎస్) లో నమోదయ్యే అర్జీలపై ఇంప్రాపర్ రెడ్రెస్సల్ ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పిజిఆర్ఎస్ మరియు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ అంశాలపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో విశ్వాసంతో తమ సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్‌కి అర్జీలు ఇస్తున్నారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకూడదని చెప్పారు. అధికారులు ప్రతి అర్జీని మానవతా కోణంలో పరిశీలించి, అర్జీదారుడితో స్వయంగా మాట్లాడి సమస్య వివరాలు తెలుసుకొని ఎండార్స్మెంట్‌ను స్వయంగా లేదా వాట్సాప్ ద్వారా పంపాలని ఆదేశించారు. ఇంప్రాపర్ రెడ్రెస్సల్ జరుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులు భవిష్యత్తులో జరగకుండా చూడాలని హెచ్చరించారు. రీ ఓపెన్ లాంటి సందర్భాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాంటి నిర్లక్ష్యంపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా విజయవాడ సిఎంఓ కార్యాలయ చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నా రావు మాట్లాడుతూ హెచ్వోడీలు అర్జిదారులతో నేరుగా మాట్లాడి, సమస్య పరిష్కరించలేకపోతే కారణం వివరించాలని, ఎండార్స్మెంట్‌ను స్వయంగా ఇవ్వాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బిఎల్వోలు ఇంటింటికీ వెళ్లి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఈఆర్ఓ, ఏఈఆర్ఓలను సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి దీప్తి, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన.. మంత్రి



**కర్నూలు, హాస్పిటల్ నవంబర్10 ప్రభాతవార్త**

రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ మరియు వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ గారు సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అండర్–17 నరసరావుపేట ల, అండర్–19 వైజాగ్ లో, విజయవాడలో మాస్టర్ స్విమ్మర్స్ గేమ్స్ లో విజేతలైన 12మంది క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఎంతో గర్వకారణం. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదల వంటి విలువలు పెంపొందుతాయి. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నానన్నారు. క్రీడాకారులను సత్కరిస్తూ, వారి కోచ్‌లు మరియు తల్లిదండ్రుల కృషిని మంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.డి.వో భూపతి రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కార్తీక సోమవారంతో.. శ్రీశైలం కిటకిట..!







**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు10, ప్రభాతవార్త :**

కార్తిక మూడవ సోమవారంతో శ్రీశైలం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు వేకువజామునుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించారు. అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతళ గంగలో పుణ్యస్నానాలా చరించుకొని శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై చేరుకున్నారు. కార్తిక మాసంలో ప్రభుత్వ సెలవుదినాలు, కార్తక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అదిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తు లందరు సంతృప్తికరంగా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకు నేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**దర్శనం ఏర్పాట్లు:** వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తేరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం.4.30 నుంచి సాయంత్రం గం.4.00ల వరకు దర్శనాలను కొనసాగించడం జరిగింది. అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి దర్శనాలు కొనసాగుతున్నాయి. కార్తికమాస రద్దీరోజుల్లో శని, ఆది, సోమవారాలు కార్తికమాసంలో మొత్తం 16 రోజులు స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేసారు. రద్దీ రోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలుపుదల చేయడం జరిగింది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బం దికి ప్రత్యేక విధులను కేటాయించారు.

**క్యూలైన్లలో అల్పాహారం:** కార్తికమాసమంతా క్యూకాంప్లేక్స్‌లో వేచిఉండే భక్తులకు ఉదయం నుంచే వేడిపాలను, అల్పాహారంగా పులిహోరా, పెరుగన్నం కట్టపొంగలి, మంచినీరు మరియు బిస్కెట్లు అందజేస్తున్నారు.

**కార్తిక దీపోత్సవం:** భక్తులు కార్తికదీపారాదన చేసుకు నేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీది మరియు గంగధర మండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**అన్నప్రసాద వితరణ:** భక్తులకు అన్నప్రసాద వితరణ భవనములో ఉదయం 10:30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయడం జరుగుతుంది. సాయంత్రం గం.6:30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసారు.

**లడ్డు ప్రసాదాలు:** కార్తికమాసంలో వచ్చే బక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకోని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్దం చేసారు. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ప్రసాదాలు అందజేసారు.



## రీఓపెన్ దరఖాస్తులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించండి

**: అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌ను మెరుగుపరచాలి**

**: పెండింగ్ ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల నవంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రీఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సమయానుకూల చర్యలు తీసుకోవాలని, అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌లను స్పష్టంగా, నాణ్యంగా రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి డిసెంబర్‌లో జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నందున, రెవెన్యూ మరియు ఇతర శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు 580 రీఓపెన్ దరఖాస్తులు నమోదు కాగా, వాటిలో ఎక్కువ శాతం బండి ఆత్మకూరు, పాణ్యం, నంద్యాల, కొత్తపల్లి, రుద్రవరం, డోన్, గడివేముల, బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయాలు మరియు ఆత్మకూరు, నంద్యాల ఆర్డీఓ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్నాయని వీటన్నింటినీ వారం రోజుల్లో క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా 56 అర్జీలు సంబంధిత తాసిల్దారులు తమ లాగిన్ లో చూసుకోలేదని... ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అలాగే విఐపి గ్రీవెన్స్‌లను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కెపిఐ) కు సంబంధించిన డేటా అప్లోడ్‌లో ఆలస్యం లేకుండా చూడాలన్నారు. అలాగే మొబైల్ టవర్ల భూసేకరణ పెండింగ్ కేసులు, అలాగే ఈక్రాప్ సూపర్ చెక్‌లో పెండింగ్‌లో ఉన్న పొలాలను జియో ట్యాగింగ్ ద్వారా పూర్తి చేయాలని సంబంధిత తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.



# కర్నూలు జిల్లా ఎడారిగా మారుతున్న వైనం..అభివృద్ధి పట్టని పాలకులు..!

**: సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ అన్నారు.**




**ఆదోని, నవంబర్ 10, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా అంటే ఆంధ్ర రాష్ట్రానికి తొలి రాజధానిగా విలసిల్లిన జిల్లా. అలాంటి జిల్లాలో అనేకమంది ప్రముఖులు రాజకీయ నాయకులు ముఖ్యమంత్రులుగా ప్రధాన మంత్రులుగా కేంద్ర మంత్రులుగా రాష్ట్ర మంత్రులుగా ఈ జిల్లా నుండి పదవులను అనుభవించారు. ఉమ్మడి రాష్ట్రంలో కానీ రాష్ట్రం విడిపోయిన తర్వాత గాని ఎవరు ఏ పదవులు అనుభవించిన కర్నూలు జిల్లాకు ఒరిగింది శూన్యం. జిల్లాలో ప్రత్యేకంగా పశ్చిమ ప్రాంతం అంటేనే అభివృద్ధికి నోచుకోని నిత్యం వలసల ప్రాంతంగా పేరుపొందిందని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ తెలిపారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి కొరకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దకడుబూరు, కోసిగి, ఆదోని, ఆస్పరి, ఆలూరు, కౌతాలం మండలాలు, ఆదోని పట్టణం సమగ్ర అభివృద్ధి కొరకు ఈనెల 9, 10 తేదీలలో పాదయాత్రలు నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా నుద్దేశించి సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ వెంకటేశ్వర్లు, నారాయణ, అంజిబాబు, వీరు మాట్లాడుతూ ఒకప్పటి రెండవ బాంబేగా నిత్యం కార్మికులతో రోడ్లన్నీ కిటకిటలాడే పేరు పొందిన ఆదోని పట్టణం కూడా అభివృద్ధికి చాలా దూరంలో ఉన్నది. పరిశ్రమలు మూతపడడమే కానీ కొత్త పరిశ్రమ కలలో కూడా ఈ ప్రాంతంలో రావడం లేదు. ఈ ప్రాంతంలో ఉన్న ఆలూరు,హులగుంద, చిప్పగిరి, హాలహర్వి, కౌతాళం,,కోసిగి, పెద్దకడబూరు, ఆస్పరి, ఆదోని మండలాల ప్రజలు కేవలం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వారు తెలిపారు. నిత్యం అనావృష్టి కరువుతో బ్రతుకుతున్న పరిస్థితి ఈ ప్రాంత ప్రజలదని వారు అన్నారు. దౌర్భాగ్యం అని వారు తెలిపారు. హగరి నదిపై వేదవతి ప్రాజెక్టు నిర్మాణం చేయడం వల్ల నాలుగు టిఎంసిల నీటి కెపాసిటీతో 80 వేల ఎకరాలకు సాగునీరు 200 గ్రామాలకు పైగా తాగునీరు అందించడానికి అవకాశం ఉన్న పాలకులు వాటిని పట్టించుకోవడం లేదు. నగర దోనా రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కావడానికి అంచులో ఉన్నప్పటికీ ఎందుకు పూర్తి చేయడం లేదు. అలాగే కౌతాళం మండలం మేలుగనూరు అనే గ్రామం నుండి తుంగభద్ర నది ద్వారా వరద కాలువ నిర్మించడం వల్ల వృధాగా సముద్రపు పాలవుతున్న వర్షపు నీటిని ఈ ప్రాంతంలో సాగునీరు తాగునీరు ఉపయోగించు కోవడానికి అవకాశం ఉన్నప్పటికీ పాలకులు కనీసం దాని గురించి ఆలోచన కూడా చేయకపోవడం బాధాకరం. ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నప్పటికీ అది సర్వేలకే పరిమితమై ఉన్నది. ఈ ప్రాంతంలో సాగునీరు ప్రాజెక్టులు లేకపోవడంతో ప్రజలకు ఉపాధి లేక ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది ప్రజలు బ్రతుకు జీవుడా అని వలసలు వెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉన్నది. అందుకే సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం తక్షణం చేపట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో గాని రాష్ట్రం విడిపోయిన తర్వాత గాని ఒక్కటంటే ఒక్కటి కూడా కొత్త పరిశ్రమ ఏర్పడకపోవడంతో చదువుకున్న యువతీ యువకులకు ఉపాధి లేకపోవడంతో చదువుకున్న యువత కూడా వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నది. అలాగే వైద్యానికి మూసుకొని ప్రాంతం కూడా ఈ ప్రాంతమే అలాంటి చోట గత ప్రభుత్వం వైద్య కళాశాల నిర్మాణం కోసం నిధులు కేటాయించి 80 వరకు పూర్తి చేసినప్పటికీ మిగిలిన 20 శాతం ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయకపోగా దానిని ప్రవేట్ వాళ్ళకు అప్పచెప్పడం చాలా దుర్మార్గం. ఈ ప్రాంతంలో ఏ మండలానికి వెళ్ళినా ఏ గ్రామానికి వెళ్ళినా మండల కేంద్రం నుండి గ్రామాలకు రోడ్లవ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నది. వివిధ మండల, పట్టణ కార్యదర్శులు లింగన్న, లక్ష్మన్న, ఈరన్న, తిక్కన్న, బాలకృష్ణ, హను మంతు, గోవిందు,రాముడు,నాయకులు మల్లయ్య, గోపాల్, తిప్పన్న, ముక్కన్న, రామాం జనేయులు, వీరారెడ్డి, వీరేష్, శ్రీనివాసులు, వెంకటేష్, నారాయణస్వామి, రాముడు, రంగస్వామి నాగరాజు, అజీమ్ ఖాన్ పాల్గొన్నారు.

## ప్రధమ నందిలో ఆలయ సిబ్బంది నిర్లక్ష్యంపై భక్తులు అసంతృప్తి



**నంద్యాల,నవంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** కార్తీక మాసం మూడవ సోమవారం భక్తిశ్రద్దలతో ఆ పరమశివుడుని దర్శనం కోసం వస్తే ఆలయ సిబ్బంది మధ్యాహ్నం 12.30 గంటలకే మూసి వేయడంతో భక్తులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు, పూర్వం నుంచి వస్తున్న సాంప్రదాయంలో ప్రధాన నందికి కుటుంబ సమేతంగా వవచ్చి భక్తులు స్వామివారిని సంధర్శించుకుంటారు.అయితే ఆలయ సిబ్బంది కార్తీక మాసంలో వేలాది వస్తున్న భక్తులకు స్వామివారి దర్శనం లేకుండా ఆలయం మూసివేయడంపై పలువిమర్శలు వస్తున్నాయి. ఆలయ సంభంధిత ఈవో అందుబాటులో లేకపోవడంతో సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో భక్తులు వెనుదిరిగి పోతున్నారు. భక్తులు గుడి ముందర పూజలు చేస్తుండగానే సిబ్బంది కసువు కొట్టడంతో భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహారిస్తున్నారని పలువురు తెలిపారు.

## అట్టహాసంగా వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**ఆలూరు,నవంబరు 10,ప్రభాతవార్త:**

ఆలూరు వ్యవసాయ కమిటీ నూతన చైర్మన్‌గా బిల్లేకల్ వెంకటేశ్వర్లు సోమవారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఏపి సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, ఏపి వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ కపట్రాళ్ళ బొజ్జమ్మ హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యమని, ఆలూరులో టిడిపి జెండా ఎగురవేయడమే ప్రధాన లక్ష్యమని, స్తానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అందరు కలిసికట్టుగా పనిచేయాలని వారు తెలిపారు. నూతనంగా భాధ్యతలు చేపట్టిన చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతు రైతుల సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని మార్కెట్ కమిటీ ద్వారా రైతుల ఉత్పత్తులకు సరైన ధర లభించేలా కృషి చేస్తానని తెలిపారు. రైతులు సమాజానికి అండ వారిని ఆదుకోవడమే ప్రభుత్వ ప్రాధాన్యత పాత్ర పోషించాలి అని ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివప్రసాద్, నియోజకవర్గం అబ్జర్వర్ గంజి నాగరాజు, వైస్ చైర్మన్ మల్లె రంగడు, జనసేన ఐటి కో ఆర్డినేటర్ రంజిత్‌కుమార్, బిజెపి జిల్లా ఉపాధ్యాఓఉడు వెంకటరాముడు, నూతనంగా ఎన్నుకోబడిన 13 మంది సభ్యులు, మండల కన్వీనర్లు సుధాకర్, షేక్షావలి, ఆశోక్‌యాదవ్, విజయబాస్కర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**తుగ్గలి,నవంబరు 10,ప్రభాతవార్త:**

ఈ నెల 7వ తేదీన నంద్యాలలో జరిగిన జిల్లాస్థాయి ఎస్‌జిఎఫ్ గేమ్స్‌లో తుగ్గలి జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అటస్టిన్, వ్యాయామోపాధ్యాయుడు చందునాయక్ తెలిపారు. అండర్-17 ఖో-ఖో రంజిత్, పవన్. అరుణ్, పవిత్రలు ఎంపి అయ్యారని, అండర్-14 విభాగంలో కార్తిక్, రేణుకలు ఆత్మకూరులో జరిగే క్యాంపులో పాల్గొంటారని వారు తెలిపారు.విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అంతే అవసరమని ఉపాధ్యాయ బృందం అభినంధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, గంగాదేవి, ఆలీ, సుధాకర్. చాందు, నూర్జాహాన్, సౌభాగ్య పాల్గొన్నారు.

## అదుపు తప్పి బైకు బోల్తా యువకుడు మృతి

**ఆలూరు,నవంబరు 10,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అగ్రహారం సమీపంలో సోమవారం ఉదయం జరిగిన ధుర్ఘటనలో హాలహార్వి గ్రామానికి చెందిన యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాలహార్వి గ్రామానికి చెందిన పింజరి షేక్షావలి(35)పని మీద ఆలూరుకు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా కురువల్లి గ్రామ సమీపంలో బైకు అదుపుతప్పి బోల్తా పగా షేక్షావలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులైన మోదిన్‌సాహెబ్, మాబుమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**-సిఐ యుగంధర్**



**వెల్దుర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త :** వాహనదారులు ఎవరైనా సరే ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్ హెచ్చరించారు.సానిక సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఆయన టాటా మ్యాజిక్ ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తే కేసులు నమోదు చేస్తామన్నారు.వాహన రికార్డులు అన్ని వాహనంలో ఉంచుకోవాలన్నారు.ఆటోడ్రైవర్లు తప్పని సరిగా లైసెన్స్ కలిగి ఉండాలని,యూనిఫారం వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్సై నరేష్, సిబ్బంది,ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## నేడు కప్పట్రాళ్ల గ్రామానికి టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి రాక

**దేవనకొండ, నవంబరు10, ప్రభాతవార్త;**

మండలంలోని కప్పట్రాళ్ల గ్రామానికి మంగళవారం ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి వస్తున్నట్లు దేవనకొండ మండల టీడీపీ కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కప్పట్రాళ్ల గ్రామంలో పార్కుల కోసం పది ఎకరాల భూమిని కేటాయించారన్నారు. ఏపీఐఐసీకు సంబంధించిన ఎంఎస్‌ఎంఈ పార్కులను సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా నేడు ప్రారంభిస్తారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బుజ్జమ్మ తదితరులు పాల్గొంటారన్నారు. మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## భక్తులకు పాలు పంపిణి



**మహానంది, నవంబరు 10, ప్రభాతవార్తః** కార్తీకమాసం సందర్భంగా భక్తులకు పాలు, బిస్కెట్‌లను దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధుల ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఆలయ పరిధిలోని వినాయక నంది ఆలయ పరిసరాల్లో ఒంగోలుకు చెందిన వెంకటసురేష్‌కుమార్, శిరిష దంపతులు సహకారంతో పాలు, బిస్కెట్‌లు పంపిణి చేశారు.

## దళితుల స్మశాన వాటికకు దారి చూపండి

**తుగ్గలి,నవంబరు 10,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలోని దళితులకు సరి అయిన స్మశాన వాటిక లేదని ఉన్న వాటికకు దారి చూపాలని ఫాస్టర్ సువర్ణరావు, దళిత ఎంపిటిసి రాజు, రంగ న్నలు తహాసిల్దార్ రవికి సోమవారం రెవిన్యూ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు గ్రామంలో దళితులు ఎవరైన చనిపోతే ఖననం చేయడానికి చాకిరేవు వాగు వవద్ద ఉన్న స్మశాన వాటికకు సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కావున వెంటనే స్మశాన వాటికకు దారి చూపాలని వారు తెలిపారు.

## ఉషోదయ సేవలను అడిగి తెలుసుకున్న ట్రైనీ ఐఏఎస్‌లు



**హొళగుంద, నవంబరు10, ప్రభాతవార్త;** ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ సేవా కార్యక్రమాలపై ట్రైనీ ఐఏఎస్‌లు శివసింగ్, శివానీ, శివనేందరన్, మైకేల్, నిదియ, ఆల్‌ఫ్రెడ్‌లు అడిగి తెలుసుకున్నారు. సోమవారం మండలకేంద్రమైన హొళగుందలోని ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను దగ్గరుండి చూసి నోట్ చేసుకున్నారు. అందులో భాగంగానే ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ అంటరానితనం, భూమి, బాల కార్మికుల నిర్మూలన, స్త్రీ పురుష లింగ సమానత్వం, వలసలు నివారించుట, ఉపాధి కల్పించుట కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రస్తుతం హొళగుంద, హాలహర్వి మండలంలో వలస విద్యార్థుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సీజనల్ హాస్టళ్లను నిర్వహిస్తున్నట్లు ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు సుధారాణి, కబీర్‌సాహెబ్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ సమన్వయకర్త రవిశంకర్, ఉపాధ్యాయులు రామదాసు, సీఆర్పీలు లక్ష్మప్ప, రేణుక, తుకారాం పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ



**మంత్రాలయం, నవంబరు10, ప్రభాతవార్త;** మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో రాంపురంరెడ్డి అధ్యక్షతన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వ హించారు. ఇంటింటికీ వెళ్లి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే వచ్చే నష్టాలను వివరించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో తమవంతు మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తే ఉచిత వైద్యం, ఉచిత విద్య అందని పరిస్థితి నెలకొంటుందని వారు ప్రజలకు వివరించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే ఊరుకోమన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు మజ్జిగ గోవిందమ్మ, సర్పంచ్ మేకల సుజాత, ఉప సర్పంచ్ ఉరుకుందు, ఎంపీటీసీ సభ్యులు మజ్జిగ నరసమ్మ, కోసిగి జయమ్మ, ముఖ్య నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా, రోగప్ప, మజ్జిగ బొజ్జు, శ్రీనివాసులు, నారాయణ, లక్ష్మప్ప, దుబ్బన్న, జట్టి వీరేష్, శంకరప్ప, కురువ ఈరన్న, నాగేష్, రాజు, భీమ, పెద్దయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



**మంత్రాలయం, నవంబరు10, ప్రభాతవార్త;** మండలంలోని రచ్చుమర్రి-కోసిగి క్రాస్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. రచ్చుమర్రి గ్రామ పెద్దలైన గోనెపాటి చిన్నఅయ్యన్న, చాకలి నరసింహులు, బారికి తాయన్న, నారాయణల ఆధ్వర్యంలో భక్తులు సమర్పించిన కానుకలతో ఈ విగ్రహం ఏర్పాటు చేశారు. సుమారు రూ.2 లక్షలతో ఈ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. తరలివచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

## శివనామస్మరణతో మారుమోగిన ఉల్లెడ ఉమా మహేశ్వరస్వామి క్షేత్రం



**రుద్రవరం, నవంబరు 10, ప్రభాతవార్తః** నల్లమల అటవీప్రాంతంలో స్వయంబువుగా గైలో వెలసిన ఉల్లేడ ఉమామహేశ్వరస్వామి క్షేత్రంలో శివనామస్మరణతో భక్తులు కార్తీకమాసం మూడవ సోమ వారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి వివిద గ్రామాల నుండి పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ధూప దీప నైవేద్యాలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్తీకమాసం ఎంతో పరమ పవిత్రమైందని విశిష్టమైందని పురానాలు చెబుతున్నాయి. ఈకార్తీకమాసంలో ప్రకృతి అందాల ఒడిలో పచ్చదంలో ఉయ్యాల ఊగుతున్నట్లుగా నల్లమల అటవీతీర ప్రాంతంలో వెలసిన ఉల్లేడ ఉమామహేశ్వరుని క్షేత్రంలో భక్తులు పుణ్యస్నానాలు అచరించి దీపాలు వెలిగించి నీటిలో వదులుతూ ఓంఃనమఃశివాయా, హర హర మహాదేవ శంబో శంకర అంటూ శివనామస్మరణలతో ఉల్లేడ క్షేత్రం మారుమోగింది. దర్శనార్థం వచ్చిన భక్తాదులకు ఆలయ నిర్వాహకులు కాశినాయన భక్తులు రామ చంద్రారెడ్డి, మిట్టపల్లె నాగేశ్వరరావుయాదవ్, శిరివెళ్ళ ఆంజనేయులు అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు.

## ప్రజా ఉద్యమకార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**కొత్తపల్లె, నవంబరు 10, ప్రభాతవార్తః**



ఈనెల 12న నందికోట్కూరులో జరిగే వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీటిసి సోమల సుదాకర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కె సుధాకర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. సోమవారం వైసీపీ శ్రేణులతో కలిసి ప్రజా ఉద్యమ పోస్టర్‌లను విడుదల చేశారు. వారుమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడంతో వైద్యవిద్య చేయాలనుకునే పేద విద్యార్థుల భవిష్యత్తు భంగమైన వైద్య విద్యకు దూరమవుతారు. వైద్యకళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తు ఈనెల 12న నందికోటూరులో మాజీ ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి అదేశానుసారం వైసీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి నియోజకవర్గ వైఎసా ్సర్‌సీపీ సమన్వకర్త దారా సుధీర్‌ల ఆద్వర్యంలో నిర్వహించే వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమంలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల కోఅప్షన్ మెంబరు మహమ్మద్ గౌస్,మాజీ మండల ఉపాధ్యక్షులు మాబాష, మాజీ సొసైటి చైర్మన్ రామసుబ్బారెడ్డి,వైసీపీ బూత్ కన్వీనర్ పి.నాగలక్ష్మిరెడ్డి,వైసీపీ నాయకులు కొక్కెరంచ రవీంద్రారెడ్డి, అచ్చిరెడ్డి రమేష్‌బాబు పాల్గొన్నారు.

## నేలబెలుంలో కార్తీక ప్రత్యేక పూజలు



**కొలిమిగుండ్లలో, నవంబరు 10, ప్రభాతవార్తః** కొలిమిగుండ్లమండల పరిధిలోని బందార్లపల్లె సమీపంలో గల నేలబెలుంలో కార్తీక మూడవ సోమవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ జిల్లాలనుండి తరలివచ్చిన భక్తులు శ్రీమల్లేశ్వరస్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు రవిస్వామి భక్తుల చేత శ్రీమల్లేశ్వరస్వామికి అభిషేకాలు,శ్రీభ్రమరాంభదేవికి శ్రీచక్రపూజలు పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయ అవరణలో కార్తీక దీపాలు వెలిగించారు. కార్తీకమూడవ సోమవారం కావడం చేత ఆలయం భక్తులతో సందడిగా కోలాహాలంగా పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు నేలబెలుంలో టెంకాయలు, పూజ సామాగ్రి దీపాలు, వత్తులు ఆలయం వద్ద దొరుకుతాయని భక్తులకు తెలిపారు.

## నేడు వెల్దుర్తిలో మండల సర్వసభ్య సమావేశం

**వెల్దుర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయం సమావేశ భవనంలో ఈనెల11న మంగళవారం ఎంపిపి దేశాయి లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ సుహాసినమ్మ తెలిపారు. సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంచండి

**- ఎమ్మెల్యే కోట్ల**



**బేతంచెర్ల, నవంబరు 10, ప్రభాతవార్తః** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు అన్నిరకాల సౌకర్యవంతంగా ప్రభుత్వ పాఠ శాలలు ఉంటాయన్న విశ్వాసాని న పెంపొందించేందుకు సిబ్బంది కృషిచేయాలని ఎమె ్మల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఎం పెండెకల్, ముద్దవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా విద్యార్థుల హాజరు, ఇతర రిజిష్టర్‌లను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్నం అందించే ఆహార పదార్థాలను ఆయనపరిశీలించారు. మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుచేస్తుందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఆహారంతో పాటు విద్యలో నాణ్యత కొరవడితో సహించేది లేదని హెచ్చరించారు. అలాగే అయా గ్రామాల ప్రజలకు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకొని పిల్లలను ఉన్నత విదా ్యవంతులుగా తీర్చిదిద్దుకోవాలని హితవు పలికారు. ఆయనతో పాటు మండల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

## ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్న కాటసాని దంపతులు



**బనగానపల్లె, నవంబరు 10, ప్రభాతవార్తః** మండలంలోని యాగంటి దేవస్థానంలో కార్తీకమాసం మూడవ సోమవారం సందర ్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన సతీమణి కాటసాని జయమ్మ సోమవారం ప్రాతకాలంలోనే యాగంటి చేరుకొని సా ్వమివారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో వేదమంత్రోచ్చరణలతో స్వాగతం పలికారు. స్వామి దర్శనం అనంతరం మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కార్యనిర్వాహణధికారి పాండురంగా రెడ్డి, అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, కిశోర్‌శర్మ పూలమాలలు శాలువలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వై మనోహర్‌రెడ్డి, ఆలయ అర్చకులు దేవేంద్రశర్మ, రాఘవేంద్రశర్మ, ప్రవీణ్‌శర్మ, ఆలయ సిబ్బంది ప్రతాప్ పాల్గొన్నారు.

## శ్రీపాతాళ లింగేశ్వరస్వామివారికి విశేష పూజలు



**ఆళ్లగడ్డ, నవంబరు 10, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండల పరిధిలోని పి నాగిరెడ్డి పల్లెలో మూడవ కార్తీక సోమవారం సందర ్భంగా స్థానిక శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీపాతాళలింగేశ్వరస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థుల ఆధ్వర్యంలో ప్రజలకు వనభోజన కార్య క్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ పోరాటం..

**- వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి**



**మంత్రాలయం, నవంబరు10, ప్రభాతవార్త;** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుందని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని బీమ నిలయంలో ఈనెల 12న మంత్రాలయం నియోజకవర్గకేంద్రంలో నిర్వహించే ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్లను మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సూచన మేరకు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రజా ఉద్యమ పోరాటాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పురుషోత్తంరెడ్డి, జిల్లా కార్యదర్శి సి.వి.విశ్వనాథ్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, హనుమాపురం పెద్దయ్య, దేవదానం, పరమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయండి

**-వైఎస్సార్‌సీపీ నాయకులు**



**బేతంచెర్ల, నవంబరు 10,ప్రభాతవార్తః** రాష్ట్రంలో వైద్యవిద్యను పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మార్చేందుకు ప్రభుత్వం పన్నుతున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కుట్రను భగ్నం చేసేందుకు వైఎస్సార్‌సీపీ అధ్వర్యంలో ఈనెల 12 డోన్‌లో చేపట్టే ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, ముస్లీం మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా ఫుశేన్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డిలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు డోనలో 12న జరిగే ప్రజా ఉద్యమం వాల్‌పోస్టర్‌లను వారు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు మెడికల్ విద్యను అందని ద్రాక్షలా మార్చేందుకే ప్రైవేటీకరణ కుట్ర జరుగుతుదని దీని ్న తిప్పి కొట్టెందుకు ప్రజలు, యువత ప్రజా ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వారితో పాటు మండల కన్వీనర్ కె తిరుమలేశ్వర్‌రెడ్డి, మురళికృష్ణ ఇతర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అందేశ్రీ మరణం సమాజానికి తీరని లోటు



**బనగానపల్లె, నవంబరు 10, ప్రభాతవార్తః** అందే మరణం సమాజానికి తీరని లోటని ఇది బాధకరమని ఏపీ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఏ శివయ్య కోయ్యలకొండ నాగరాజు అన్నారు. సోమవారం సా ్థనిక సిపిఐ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ మన కాలపు వాగ్గేయ కారులతో ఒకరైన అందేశ్రీ గుండెపోటుతో కనుమునినట్లు తెలియడంతో చాల బాధకలిగించిందన్నారు. ఈయనకు 64 సంవత ్సరాలు ఉన్నాయని ఆయన మరణం విచారకరణం అన్నారు. ఆయనకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి నంద్యాల జిల్లా సమితి శ్రద్దాంజలి ఘటిస్తుందన్నారు. ప్రకృతి గురించి చెప్పాలన్న, సమాజంలో ఉన్న లోపాలు ఎత్తిచూపాలన్న అది అందేశ్రీ కలం నుండి రాలితే దానికి పదునైన రూపం వస్తుందని వారు తెలిపారు.ఆయన కాకతీయ విశ్వవిద్యాలయం అంతకుముందే డాక్టరేట్ ఇచ్చింది. మాయమైపోతున్నాడన్న మనిషన్నవాడు అని సమాజాన్ని తట్టి లేపిన అందేశ్రీ నేడు మాయమైపోవడం ఆ మాట వినడం కూడ జీర్ణించుకోలేకపోతున్నామని ఆయన లేని లోటు సమాజానికి తీరని లోటన్నారు.

## ఎల్లమ్మ ఆలయ రహదారిలో పారిశుద్ధ్యపనులు చేయించిన మాజీ ఎంపిపి



**వెల్దుర్తి, నవంబర్ 10, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని రేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయం రహదారిలో సోమవారం తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ తమ స్వంత ఖర్చుతో పారిశుద్ధ్యపనులు చేయించారు.వెల్దుర్తి వంక మీదుగా ఆలయానికి వెళ్లే మార్గంలో ఉన్న చిన్న వంతెనపై నీళ్లు పారడంతో పాచి ఏర్పడి ద్విచక్రవాహనదారులు,భక్తులు,అటుగా వెళ్తున్న రైతులు ఇబ్బందులు పడడం తెలుసుకున్న మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్‌గౌడ్ మూడు జెసిబిలతో ఆ ప్రాంతమంతా దగ్గరుండి శుభ్రం చేయించారు.ఆ రహదారిలో ఉన్న ముళ్లకంపను సైతం తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ఆయన వెంట నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అభయాంజనేయస్వామి సన్నిధానంలో పవిత్ర ధాత్రి హోమం



**మంత్రాలయం, నవంబరు10, ప్రభాతవార్త;** కార్తీకమాసం సందర్భంగా మంత్రాలయంలోని శ్రీ అభయాంజనేయస్వామి సన్నిధానంలో పవిత్రధాత్రి హోమం సోమవారం నిర్వ హించారు. పీఠాధిపలు సుబుదేంద్రతీర్థులు, హెచ్‌హెచ్‌శ్రీ స్వామిజీ శ్రీబ్రహ్మాక రార్చి శ్రీ మూల రామదేవర పూజలు నిర్వహించారు. ధాత్రీ హోమం పూర్ణాహుతి నిర్వ హించారు. స్వామివారికి విశేష పూజలు చేపట్టారు. వనభోజనం నిర్వహించగా, పెద్ద సఖ్యలో భక్తులు, శ్రీమఠం సిబ్బంది పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.

# విద్యారంగ సమస్యల పరిష్కరించాలి..!

**: కర్నూలులో ఏఐఎస్ఎఫ్ బసుజ**




**కర్నూలు, నవంబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.వలరాజు, బందెల నాసర్ జీ లు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి అనంతరం కలెక్టర్ కార్యాలయం సమీపంలో జిల్లా అధ్యక్షులు డి.సోమన్న అధ్యక్షతన,భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ జీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీ ఇచ్చి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ఎన్నికలలో ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం పైన మండిపడ్డారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెల రోజుల్లో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ ఆ హామీ దాదాపు ఒకటిన్నర సంవత్సరంలో ప్రభుత్వ పరిపాలన పూర్తవుతా ఉన్నా నేటికీ కేవలం హామీగానే మిగిలిపోయింది తప్ప, తుతు మంత్రంగా విడుదల చేసి అవి పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యార్థులకు హాస్టల్లో మౌలిక వసతులు లేక మరణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వాటిని అభివృద్ధి చేయడంలో ఏమాత్రం కూడా పట్టించుకోలేదని హెచ్చరించారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోయిన చరిత్ర రాష్ట్రంలో ఉందని గుర్తు చేశారు. కర్నూలు జిల్లాలో ఉన్న రాయలసీమ క్లస్టర్ ఉర్దూ యూనివర్సిటీల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈనెల 12వ తేదీ అనంతపురంలో ముగింపు సభ నిర్వహిస్తామని ఈ సభ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నేడు సీఎం చేతుల మీదుగా వర్చువల్‌గా ఎంఎస్ఎంఇ పార్కు ప్రారంభోత్సవం



**పెద్దకడబూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలో హెచ్ మురవణి రెవెన్యూ పరిధిలో హనుమాపురం గ్రామ సమీపంలో ఉన్న నలంద డిగ్రీ కాలేజ్ దగ్గర ఏపీ ఐఐసీ ఆధ్వర్యంలో నిర్మితమైన ఎమ్మెస్ ఎం ఇ పార్కు ను సీఎం చంద్రబాబు నాయుడు విజయవాడ నుండి వర్చువల్ గా నేడు ప్రారంభిస్తున్నట్లు మండల తాసిల్దార్ గీత ప్రియదర్శిని మరియు టిడిపి మండల అధ్యక్షులు జి మల్లికార్జున లు సోమవారం విలేకరులకు తెలిపారు మంగళవారం ఉదయం 10 గంటలకు సంబంధిత అధికారులు టిడిపి పార్టీ ముఖ్య నాయకులు హాజరుకావాలని వారు కోరారు. ఆర్.ఐ. జెర్మియా సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు పంపిణీ !



**పెద్దకడబూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలో తారాపురం గ్రామానికి చెందిన తలారి నాగేష్ కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 25614 చెక్కును టిడిపి రాష్ట్రాధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మండల కేంద్రమైన పెద్దకడబూరులో తన నివాసంలో సోమవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ఆదేశాల మేరకు బాధితులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు అనారోగ్యంతో ఇబ్బంది పడే పేద ప్రజల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు సొంత డబ్బులతో వైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు మీసేవ ఆంజనేయులు టిడిపి నాయకులు చిన్న తుంబలం వీరేష్ గౌడ్ ఎంజి నరసన్న హరిచంద్ర గౌడ్ పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణను అడ్డుకుందాం కదిలిరండి



**కోడుమూరు,నవంబర్ 10, ప్రభాతవార్త :** గత వైసీపీ ప్రభుత్వ హయంలో ఏర్పాటైన వైద్య కళాశాలలను నేటి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే ఆలోచనను అడ్డుకుందాం.కదిలిరండని కోడుమూరు వైసీపీ ఇంచార్జు ఆది మూలపు సతీష్ పిలుపునిచ్చారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 12వ తేదిన తలపెట్టిన నిరసన కార్యక్రమంపై వైసీపీ ఆధ్వర్యంలో సాగే ప్రజా ఉద్యమ పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ హయంలో 17 ప్రభుత్వ వైద్య కాళాశాలల నిర్మాణం చేపట్టిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు. వీటి నిర్మాణాలను పూర్తి చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. దీంతో ప్రభుత్వ వైఖరి మూలంగా నేడు వైద్య కళాశాల నిర్వహణను ప్రైవేటీకరణకు పూనుకుంటుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు వైసీపీ చేపట్టిన ప్రజా ఉద్యమాల కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. నియోజక వర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండల వైసీపీ నాయకులు యాపదిన్నె మద్దిలేటి, బరుసు రఘునాథ్‌రెడ్డి, రమేష్‌నాయుడు, క్రిష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కరెంట్ మల్లారెడ్డి, మాదులు, లింగన్న, బొరెల్లి సోమన్న, వీరన్న, దుబ్బరఘు, లింగమూర్తి,ఆకుల రవి, మహేంద్రగౌడ్, మౌలాలి, నెహమియా, సోమశేఖరరెడ్డి, మోహన్‌బాబు, అబేలు, రామాంజినేయులు, నరసింహారెడ్డి, మునెప్ప, వెంకటేశ్వర్లు, చంద్ర పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి



**ఎమ్మిగనూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:** జిల్లాలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోని రైతులకు ప్రత్యేక నష్టపరిహారం ఎకరాకు రూ30 వేల రూపాయల అందించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఖాసిం వలి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల ఫిర్యాదు వేదికలో తాహసిల్దార్ శేష ఫనికి వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. రైతులు ఉల్లికి, పత్తి, మిరపకు అన్ని రకాల పంటలకు మద్దతు ధర లేక అప్పుల ఉబిలో పడుతున్నరన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజలు వలసలు వెళ్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వలసలు ఆపడం పశ్చిమ ప్రాంతంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రాష్ట్రంలో ప్రాజెక్టులు రైతులకు నష్టపరిహారం రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. రైతు పక్షాన రైతులకు అన్యాయం జరిగితే కూటమి ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, పార్టీ నాయకులు షబ్బీర్, ఆసిఫ్, లోకేష్, ఆన్సర్, అజయ్ పాల్గొన్నారు

## పాత్రికేయులపై దాడి అమానుషం



**దేవనకొండ, నవంబరు10, ప్రభాతవార్త;** సమాజంలో జరిగే వాస్తవాలను పత్రిక రూపంలో రాసే పాత్రికేయులపై దాడులు చేయడం అమానుషమని ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు కాసీం, బి.వెంకటేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు మండలం ప్రజాశక్తి విలేకరిపై జరిగిన దాడికి నిరసనగా దేవనకొండ మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం దేవనకొండ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలమత్తూరు మండలంలో అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు నాసిరకంగా సీసీ రోడ్డు నిర్మాణం అనే శీర్షిక ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమయ్యిందన్నారు. ఇది మనసులో పెట్టుకుని ఆదివారంనాడు పాత్రికేయుడిపై దాడికి పాల్పడడం దారుణమన్నారు. ఇలాంటి దాడులు జరగకుండా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీడబ్ల్యూజే పాత్రికేయులు నాగరాజు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించండి

**– ట్రైనీ కలెక్టర్లు శివంసింగ్, శివానీ, శివానందారన్, మైఖేల్, ఆల్‌ఫ్రెడ్**



**హొళగుంద, నవంబరు10, ప్రభాతవార్త;** పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని ట్రైనీ కలెక్టర్లు శివంసింగ్ (యూపీ), శివానీ(యూపీ), శివానందారన్ (తమిళనాడు), మైఖేల్(కేరళ), నిదియా(కేరళ), ఆల్‌ఫ్రెడ్(కేరళ) అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండలకేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు సుధారాణి, కబీర్‌సాబ్‌లతో కలిసి విద్యార్థులు ఏవిధంగా విద్యను అభ్యసిస్తున్నారు, ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు, విద్యార్థులకు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రాజనగర్‌లోని పాఠశాలలోని హెచ్‌ఎం రామదాసుతో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, విద్యార్థినీలతో మాట్లాడారు. హాస్టల్‌లో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, భోజనం విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని సూచించారు. ఎమ్మార్సీ సీఆర్పీ లక్ష్మప్ప, పంపాపతి, రేణుక, సుక్కా రాము, రవిశంకర్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**నందికొట్కూరు, నవంబరు 10,ప్రభాతవార్త:**

పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి దేవాలయానికి నూతన కమిటీ ఏర్పాటు అయింది. సోమవారం ఆలయ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా బలపాటి సత్యనారాయణ, అధ్యక్షుడుగా వీరణాల లక్ష్మీప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చట్టా మురళీ, ఉపాధ్యక్షులుగా కొప్పుల రమణ, దేశెట్టి శ్రీనువాసులు, సహాయ కార్యదర్శిగా శ్రీరాములు ఎంపిక అయ్యారు. ఈ సంధర్భంగా అధ్యక్షుడు లక్ష్మీప్రసాద్ మాట్లాడుతు శ్రీశ్రీశ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి అలయ అభివృద్ధి కోసం కమిటీ అందరిని కలుపుకొని కృషి చేస్తోందని ఆయన తెలిపారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడాలి

**: చిన్నతనం నుండే చదువు పట్ల ఆసక్తి కలిగి ఉండాలి : చిప్పగిరిలో ట్రైనీ కలెక్టర్లు వెల్లడి**



**చిప్పగిరి, నవంబర్ 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడాలని ట్రైని కలెక్టర్లు రజత్ యాదవ్, నిధి, అష్తోష్ శుక్ల, బ్యూలో, వాల్కర్, పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరి లో ప్రభుత్వ ఆసుపత్రిని, ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను, చెత్త సంపద కేంద్రాలను, ట్రైనీ కలెక్టర్లు తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిప్పగిరి మండలం వెనుకబడిన మండలాల్లో భాగంగా ఎంపిక కాబడింది అన్నారు. దీంతో ప్రత్యేక అవసరాలు తదితర అంశాలను గుర్తించి, ప్రజలకు ప్రభుత్వ సేవలు ఏ విధంగా అందుతున్నాయి అన్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని తెలుసుకొని విచారణ చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి, వాటి పరిష్కారం ఏమిటి అన్న కోణంలో పరిశీలన చేపట్టారు. అనంతరం ఈ విషయాలను జిల్లా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అల్లా బకాష్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, మండల ఆస్పిరేషన్ బ్లాక్ కోఆర్డినేటర్ నరసింహ, సూపరెంట్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ అఫ్రోజ్ బేగం, అంగన్వాడి సూపర్వైజర్ వీరమ్మ, ఏ పీ ఎం శివయ్య, ఏపీవో జుబేర్ ఆహమ్మద్, టెక్నికల్ అసిస్టెంట్ మారతి,వీఆర్వోలు గోవిందప్ప, పంచాయితీ కార్యదర్శి ప్రమీల, తోపాటు తదితర శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ చేసిన సేవలు నిత్య స్మరణీయం



**కర్నూలు విద్య, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలుగు భాషా సాహిత్యాలకు సిపి బ్రౌన్ చేసిన సేవలు నిత్యస మ్మరణీయమని డా.ఎం ఇందిరాశాంతి అన్నారు. స్థానిక క్లస్టర్‌యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి అధ్యక్షతన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు.సిపి బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి మాట్లాడుతూ సిపి బ్రౌన్ తెలుగు సాహిత్యాలకు చేసిన సేవలను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. డా.వి వింధ్యవాసిని మాట్లాడుతూ సిపి బ్రౌన్‌చేసిన నిరుపమాన సాహిత్యసేవలను స్మరించుకోవడం వారికి నివాళ్లు అర్పించడం మనందరి బాధ్యత అన్నారు. బ్రిటిష్ అధికారిగా భారతదేశానికి వచ్చిన సిపి బ్రౌన్ అమ్యూమైన సాహిత్య గ్రంథాలు, వేమన పద్యాలు కాలగర్భంలో కలిసిపోకుండా సేకరించిన గొప్ప తెలుగు సాహిత్య అభిమాని సిపి బ్రౌన్ అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జే హేమంత్, అధ్యాపకులు డా.కామల్లి నాయక్, డా.నాగన్న, జి. శ్రీనివాస్, డా.మాదన్న పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆశ్రమంలోని శివాలయ ప్రాంగణంలో కార్తీక వనభోజనాలు



**పాములపాడు, నవంబరు 10, ప్రభాతవార్త:** పాములపాడు గ్రామంలోని బ్రహ్మంగారి ఆశ్రమంలో ఉన్న శివాలయ ప్రాంగణంలో కార్తీక సోమవారం వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యంత పవిత్రమైన కార్తీక మాసాన్ని అచరిస్తున్న భక్తులకు ఆశ్రమంలో కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఆళ్లగడ్డ హరి సర్వోత్తమరావు పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించారు.నాయకులు సొసైటి చైర్మన్ గోవిందు, ఆర్య వెంకటేశ్వర్‌రావు, మన్యం పుల్లయ్య, తెలుగు నాగరాజు, సురేష్, టేకూరు సాయి, మధుసూధన్‌రావు, ఆర్య చంద్రలు పాల్గొన్నారు. వనభోజన కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**అవుకు రూరల్, నవంబరు 10, ప్రభాతవార్త:** అవుకు ఆదర్శపాఠశాల ఏపీ ఎంఎస్ అవుకు విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగిన స్కిల్‌కాంపిటేషన్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి ఎలక్ట్రానిక్ ట్రేడ్ విభాగం నందు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ హెమీమా అన్నారు. జిల్లాస్థాయి ఈనెల 7న జరిగిన పోటీల్లో ఎలక్ట్రానిక్స్ విభాగపు బృందం మొదటిస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థుల కృషి ఒకేషనల్ ఉపాధ్యాయులు నరేంద్ర హుస్సేన్ వలి, నిబద్ధత బృందం స్ఫూర్తి ఫలితంగా ఈగౌరవం లభించిందన్నారు. ఈవిజయానికి ఎలక్ట్రానిక్ ట్రైనర్ నరేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన స్మార్ట్‌సిటి ప్రాజెక్టు ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఈప్రాజెక్టు జిలా ్లస్థాయిలో ప్రథమస్థానాన్ని సాధించి ఈనెల 21న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. సంబంధిత ఉపాధ్యాయ బృందం అందించిన మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం ఈవిజయాన్ని ఆనందంగా స్వాగతించారు. అలాగే ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు జమకాకపోవడం గమనార్హం



**కర్నూలు విద్య, నవంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** పాణ్యం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లికి వందనం పథకానికి సంబంధించిన డబ్బులు ఒక జూనియర్ కళాశాలలో 50 విద్యార్థులకు అందలేదని విద్యార్థుల తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. పాణ ్యం మండలంలో వందల సంఖ్యలో విద్యార్థుల పేర్లు, పుట్టిన తేదిల్లో తప్పుగా ఉండడం వల్ల విద్యార్థులు అధికారుల చుట్టు తిరుగుతున్నా ఫలితం లేదు. ఈవిషయమై ఎన్ ఎస్ ఐ జిల్లా కార్యదర్శి బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యార్థులకు తల్లికి వందనం విద్యార్థుల వారి తల్లిదండ్రుల ఖాతాల్లో వందలాది మందికి పడలేదనా ్నరు. పేద, మధ్యతరగతి కుటుంబాలు విద్యార్థుల ఫీజులు కట్టలేక చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈవిషయంపై సోమవారం పాణ్యం మండల డిప్యూటి తహాశీల్దార్ శివశంకర్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పాణ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధార్ క్యాంపు ఏర్పాటు చేయాలని తల్లికి వందనం డబ్బులు త్వరగా తల్లిదండ్రుల ఖాతాల్లో జమచేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. మండల నాయకులు వేణు, ఎస్ ముజేమిల్, పరమేష్, సురేంద్ర, కిరణ్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వారధిలా వారి సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తా

**– దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ జి.నారాయణస్వామి**



**ఆదోనిలీగల్, నవంబరు10, ప్రభాతవార్త;** దివ్యాంగుల ఆపద్బాంధవుడిగా, దివ్యాంగులకు వారధిలా వారి సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తా దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ జి.నారాయణస్వామి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం జిల్లాలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం (డీఈఎఫ్) అధ్యక్షులు బి.సి.నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.శివశంకర్‌ల అధ్యక్షతన వివిధ ప్రాంతాల నుంచి డీఈఎఫ్ కార్యవర్గ సభ్యులు దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ జి.నారాయణస్వామిని కలిసి పలు సమస్యలపై విన్నవించారు. యావత్ దివ్యాంగుల సమాజానికి సంబంధించిన అనేక ఇబ్బందులు, సమస్యలు, మౌలిక సదుపాయాలు, వసతులు కల్పన, హక్కులు, చట్టాలు, రాయితీ, రిజర్వేషన్‌లు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్, ఉద్యోగ, ఉపాధి కల్పన అవకాశాలు, 5 శాతం రిజర్వేషన్, 2016–దివ్యాంగుల చట్టాల అమలు, సదరం బోర్డులోని సాంకేతిక సమస్యల పరిష్కారం, కొత్త పెన్షన్లు, స్కూటర్స్, ఇళ్లు, ఇంటి పట్టాలు పంపిణీ ఇలా మొదలైన ఎన్నో అనేక అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. డీఈఎఫ్ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నెరు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఆపద్బాంధవుడిగా, వారధిలా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీరాములు, కమతం వెంకటేష్, ఎమ్మిగనూరు తాలూకా డీఈఎఫ్ అధ్యక్షులు శాకం వెంకటేశ్వర్లు, ఎమ్మిగనూరు, గొనెగండ్ల, నందవరం మండల కన్వీనర్, కో–కన్వీనర్స్ రామకృష్ణ రంగన్న, భీమన్న, ఉసేని, నరసింహులు, మంత్రాలయం తాలూకా కన్వీనర్లు, కో కన్వీనర్లు ఎర్రిస్వామి, నాగరాజు, బసవరాజు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పేద మహిళల డిజిటల్ సాధికారతకు డిజి లక్ష్మి పథకం




**నంద్యాల, నవంబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన డిజి–లక్ష్మి పథకం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పేద మహిళలకు డిజిటల్ సాధికారత మరియు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ అనంతరం డిజి లక్ష్మి పథకంపై కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతు ఈ పథకం కింద ప్రతి పట్టణ స్తానిక సంస్థ పరిధిలో సాధారణ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయబడుతాయని, వీటిని అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా మహిళలు తమ నివాస ప్రాంతాల నుంచే ప్రభుత్వ డిజిటల్ సేవలను ప్రజలకు అంధించడం ద్వారా ఉపాధి పొందకలుగుతారన్నారు. డిజి–లక్ష్మిపథకం మహిళల ఆర్థిక స్వాలంభనకు మరియు డిజిటల్ సాధికారతకు నూతన మార్గం చూపుతుందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలుటిజిటల్ సేవల సరఫరాదారులగా మారి తమ కుటుంబాలకు ఆదాయ వనరులు సృష్టించుకుంటారని కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లాలో మొత్తం ఆరు మున్సిపాల్టిలలో 9,710 స్వయం సహాయక సంఘాలు ఉండగా వాటిలో 83,294 మంది మహిళా సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రతి 250 పేద కుటుంబాలకు ఒక కియోస్కా సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 324 స్లం లెవెల్ సమాఖ్యల్లో డిజి––లక్ష్మి కియోసస్క్ సెంటర్లు ఏర్పాటు చేయబడి, 324 మంది మహిళలు డిజి––లక్ష్మిలుగా ఎంపిక అవుతారన్నారు. ఈ కేం ద్రాలకు స్థాపనకు అవసరమైన కంప్యూటర్, ప్రింటర్, స్కానర్ మరియు ఇతర పరికరాల కొనుగోలుకు బ్యాంకుల ద్వారా రూ.2.50 లక్షల వరకు రుణం అందించబడుతుందని తెలిపారు. ఈ కేంద్రాలు మీ సేవా కేంద్రాల మాదిరిగా పని చేస్తూ అంధించే సేవలకు అనుగుణంగా డిజి––లక్ష్మిలకు కమీషన్ లభిస్తుందని వివరించారు. ఈ పథకం ప్రధానంగా డిజిటల్ సాధికారత, ఆర్థిక స్వాతంత్రం,స్వయం ఉపాధి మరియు ప్రభుత్వ సేవలను ప్రజల దరిదాపులలోకి తేవడం వంటి నాలుగు ప్రధాన లక్ష్యాలను సాధించడాన్నే లక్ష్యంగా పెట్టుకున్నదని తెలిపారు. పట్టణ పేద మహిళలు ఈ పథకం ద్వారా డిజిటల్ ప్రపంచంలో భాగస్వాములై తమ జీవిత ప్రమాణాలను మెరుగు పరుచుకోవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకు ముందు మెప్మా పీడి వెంకటదాసు పథకం గురించి వివరించారు.

## లోక కల్యాణార్థం పంచమఠలాలో పూజాదికాలు



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు 10, ప్రబాతవార్త :** లోక కల్యాణార్థం పంచమఠలాల్లో సోమవారంనాడు ఉదయం విశేషంగా అభిషేకం,పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ఈ పూజ కార్యక్రమాల్లో శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా ఘంటామఠం లో ఆ తరువాత వరుసగా బీమశంఖరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది.కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాల్లో ముందుగా అర్చకస్వాములు,లోక కలా ్యణ సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరీత్యాలు సంబవించకుండా సకాలంలో తగినంత వరా ్షలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి అకాల మరణాలు రాకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిరి ్వఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అబిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి.

## కస్తూరిబా ఎస్ఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**మద్దికెర, నవంబరు10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని కస్తూరిబా పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్కూల్ చైర్మన్ లక్ష్మిదేవి సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లో ధర్నా నిర్వహించి, కలెక్టర్ ఎ.సిరిని కలిశారు. కలెక్టర్‌కు ఎస్ఓపై ఫిరా ్యదు చేశారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో ఎస్ఓ జ్యోతిరెడ్డి కుల వివక్షత చూపిస్తోందని, చైర్మన్ అయినప్పటికీ తనను లోపలికి రానివ్వడం లేదన్నారు. కులం తక్కువ అని, తక్కువ చూపు చూడడం, ఎస్సీ కులానికి చెందిన పాఠశాల సిబ్బందిపై కూడా అజమాయిసీ కొనసాగిస్తోందన్నారు. పిల్లలు భోజనాలు పరిశీలించడానికి వెళ్లగా అడ్డుకుందన్నారు. పాఠశాలలో బాత్‌రూమ్‌లకు తాళాలు వేసి పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. పిల్లలకు విద్యాభ్యాసం దూరం చేసి వైసీపీ నాయకులతో రాజకీయం చేస్తోందని ఆరోపించారు. పారా రాఘవేంద్ర, స్వప్న, శేఖర్, చెరువు చంద్ర, కొట్టాల ప్రవీణ్ పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయవద్దు



**ప్యాపిలి, నవంబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయవద్దని వైకాపా నాయకులు కోరారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 12న నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమం వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ డోన్ లో నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమం ర్యాలీ, బహిరంగ సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. వైకాపా నాయకులు మెట్టు వెంకటేశ్వర రెడ్డి, దిలీప్ చక్రవర్తి, రాజా మురళీ కృష్ణ, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, వి.శ్రీనివాస రెడ్డి, బోరెడ్డి రాము, బొర్రా మల్లికార్జునరెడ్డి, బషీర్, మస్తాన్ ఖాన్, జలదుర్గం రసూల్, రజినీ రెడ్డి, బోరెడ్డి కృష్ణారెడ్డి, బోరెడ్డి రఘు, పర్వతం శ్రీనివాసరెడ్డి, పాండు, కమతం భాస్కర్ రెడ్డి, జింకల అంజి , జాకీర్, విఘ్నేశ్వర రెడ్డి, నేరేడుచర్ల చంద్రశేఖరరెడ్డి, ప్రకాష్ రెడ్డి, కమతం వెంకటేశ్వరరెడ్డి, అలెబాదు బాలయ్య పాల్గొన్నారు..

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలి



**ఆదోనిటౌన్, నవంబరు10, ప్రభాతవార్త;** విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలని సాఫ్ట్ స్కిల్ ట్రైనర్, మాస్టర్ మోటివేటర్ కె.గౌతమి పిలుపునిచ్చారు. సోమవారం ఆదోని పట్టణంలోని నేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఫణిశేఖర్, డాక్టర్ మేఘన, నాగమణి, నాగరాజు, జయల ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ మరియు మోటివేషన్ తరగతులను ఆమె నిర్వహించారు. సాఫ్ట్ స్కిల్ ట్రైనర్, మాస్టర్ మోటివేటర్ కె.గౌతమి మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ భవిష్యత్‌కై వినూత్నంగా సరికొత్త ఆవిష్కరణలతో సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడేలా విద్యార్థులు వారి లక్ష్యంవైపు అడుగులు వేసేలా అనుకన్న గమ్యాలను అధిరోహించేలా నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడికి గురికాకుండా ఉండడానికి కావాల్సిన జీవిత నైపుణ్యాలను వివరిస్తామన్నారు. విద్యార్థుతలలకు చక్కగా సాఫ్ట్ స్కిల్స్‌ను వివరించారు. విద్యార్థులు ఎన్నో చక్కని విషయాలను నేర్చుకున్నారు. ఆత్మ విశ్వాసం స్వీయ అభివృద్ధి, సాధికారత ప్రక్రియ ద్వారా విద్యార్థులకు, మార్గనిర్దేశం, ఇంటర్ యాక్టివ్ సెషన్‌లో నిజ జీవిత ఉదాహరణలు, ఇంటర్ పర్సనల్ స్కిల్స్ లీడరషిప్ క్వాలిటీస్ పాజిటివ్ యాటిట్యూడ్ తదితర అంశాలపై విశ్లేషనతో విద్యార్థులకు మంచి స్ఫూర్తిని, ఆత్మవిశ్వాసాన్ని నింపాయని హెచ్‌ఎం వరప్రసాద్ తెలిపారు. ట్రైనింగ్ సెషన్ చక్కగా సాగిందని, అభినందిస్తూ ఇలాంటి మోటివేషనల్ క్లాసెస్ ద్వారా పిల్లల్లో సరికొత్త ఆలోచనలు వస్తాయన్నారు.

## బ్రౌన్ జయంతి, అందేశ్రీకి సంతాపం తెలిపిన ఎస్‌టియు, అరసం సంఘాలు



**పత్తికొండ,నవంబరు 10,ప్రభాతవార్త:** స్తానిక ఎస్టీయు ప్రాంతీయ కార్యాలయంలో ఎస్టీయు ఆర్థిక కార్యదర్శి మారుతి అధ్యక్షతన ఎస్‌టియు మరియు అరసం సంయుక్తంగా తెలుగు సూర్యుడు సిపి బ్రౌన్ జయంతి మరియు ప్రజా వాగ్గేయ కారులు అందెశ్రీ కి సంతాపం తెలియజేస్తు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు.. అరసం జిల్లా కార్యదర్శి మరియు ఎస్టీయు నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, బి.వీరస్వామి మాట్లాడుతు తెలుగుసూర్యుడు సిపి బ్రౌన్ దొర ప్రగాడమైన విచారం వ్యక్తం చేస్తు హృదయ పూర్వక నివాళీలు అర్పించారు.ఆయన మాట్లాడుతు అక్షరాలను ఆయుధాలుగా మలుచుకుని సమాజాన్ని తట్టిలేపిన ఉద్యమ కవి అందెశ్రీ అన్నారు. ఆయన కలం మరియు గళం జోల పాటలు రాయడం కానీపాడడం కానీ జరగలేదన్నారు. అన్ని పోరు పాటలే రాసి పాడారని అందుకే ఆయన గొప్ప సామాజిక మార్పును కాంక్షించే చైతన్య కవి అని ఆయన తెలిపారు. బీరప్ప, బలరాం, వెంకటరాముడు, సూర్యుడు, చంద్రశేఖర్‌రెడ్డి, నాగార్జున, రామచంద్ర పాల్గొన్నారు.

## అటవీ అమరవీరుల దీనోత్సవం



**రుద్రవరం, నవంబరు 10, ప్రభాతవార్త:** రుద్రవరం అటవీశాఖ కార్యాలయ అవరణలో రాష్ట్ర అమరవీరుల దినోత ్సవాన్ని ఘనంగా సోమవారం నిర్వహించారు. రేంజ్ సిబ్బంది మాట్లాడుతూ అటవీ అమరవీరుల సేవలు ఎనలేనివని వారు గుర్తుచేసుంటూ ఘనంగా నివాళు ్లు అర్పించారు.పాల్గొన్న అధికారులు విధినిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల సేవలను వారు కొనియాడుకున్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అటవీశాఖ సిబ ్బంది నిరంతరం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అటవీ సంపదను కాపాడే క్రమంలో స్మగ్లర్ల దాడులకు, వన్యప్రాణుల బారీపడి అనేకమంది అటవీశాఖ సిబ్బంది తమప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఫారెస్టు సెక్షన్ అఫీసర్లు ఎం శ్రీనివాసులు రెడ్డి, ఎస్ మక్తార్‌బాష, పి మాబూఖాన్,పి రామకృష్ణ, ఎఫ్‌బివోలు జేమ్స్‌పాల్, సురేంద్ర గౌడ్, నరసింహారెడ్డి, సుభాష్, నాగ వుశేనయ్య, ఆటవీశాఖ సిబ ్బందితదితరులు పాల్గొని అమరవీరులకు శ్రద్దాంజలి ఘటించారు.

# కార్తిక వెలుగులతో.. శ్రీశైలక్షేత్రం..!





**: దీపాకాంతులతో – పుష్కరిణిహారతి**

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు10, ప్రభాతవార్త :** కార్తిక వెలుగులతో శ్రీశైలం క్షేత్రం ప్రజ్వరిల్లుతుంది. దీపాకాంతులతో – పుష క్కరిణి హారతితో పులకించింది. కార్తిక మూడవ సోమవారం సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్స వం మరియు పుష్కరిణిహారతి నిర్వహించింది. లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

**లక్షదీపోత్స వ:** ఈ దీపోత్స వ కార్యక్రమంలో పుష్కరిణీ ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**పుష్కరిణి హారతి(దశవిధ–హారతులు):** బుధువారం నాడు సాయంత్రం గం.6.30ల నుండి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణీకి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడ్డాయి. కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్స వమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరిగింది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతులు సమర్పించబడ్డాయి.

**దశహారతులు – దర్శనఫలం:**

ఓంకారహారతి:–పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడుతాయి. సకల శుభాలు కలుగుతాయి.

నాగహారతి:–ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తోలగిపోతాయి.

త్రిశూలహారతి:– ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడుతాయి.

నందిహారతి:–ఈ నందిహారతిని దర్శించడం వలన భయం, దు:ఖము ఉండవు. ఉత్సాహం, లబిస్తాయి.

సింహహారతి:–ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.

సూర్యహారతి:–ఈ సూర్యహారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లబిస్తుంది.

చంద్రహారతి:–ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లబిస్తుంది.

కుంభహారతి:–ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి.

నక్షత్రహారతి:–ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి, చేపట్టిన పనులలో విజయం లబిస్తుంది.

కర్పూరహారతి:–ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి. యజ్ఞఫలంతో

# టిడిపి పార్టీలో దళితులకు పెద్ద పీట.. బడుగులకు న్యాయం

**: అంగరంగ వైభవంగా మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకారం**

చిప్పగిరి, నవంబర్, 10, ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో దళితులకు పెద్దపీటని ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిలేకంటి వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్స వం ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ దంపతులు వైకుంఠం జ్యోతి ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఆలూరు నాలుగు రోడ్ల కూడలి నుండి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీగా వెళ్లి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, సుబ్బారెడ్డి, తదితరులు హాజరయ్యారు. అనంతరం యార్డులో చైర్మన్ చేత, సభ్యుల చేత, వ్యవసాయ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా వ్యవసాయం మార్కెట్ చైర్మన్ గా ఎంపికైన బిల్లేకంటి వెంకటేష్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో దళితులకు బడుగులకు తదితర కులాల మతాల వారికి సమన్యాయం జరుగుతుందని కొనియాడారు. వైకుంఠం అంటే ఆలూరు ఆలూరు అంటే వైకుంఠమని జిల్లాలోనే కాదు రాష్ట్రంలో వైకుంఠం బ్రాండ్ అని పేర్కొన్నారు. ఇలాంటి కుటుంబం నుండి టిడిపి ఇన్చార్జిగా వైకుంఠం జ్యోతిని ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు ఎంపిక చేసినందుకు ముందుగా ప్రత్యేక కృతజ్ఞతలను సీఎంకు తెలియజేశారు. అనంతరం టిడిపి ఇన్చార్జి దంపతులు వైకుంఠం జ్యోతి శివప్రసాదులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు పార్టీలో నాయకులకు కార్యకర్తలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక పరిశ్రమలను ఏర్పాటు చేయించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కొత్త పరిశ్రమలను తీసుకువచ్చి అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ తండ్రి బాటలో తనయుడు అన్న చందంగా అభివృద్ధి ధ్యేయంగా పలు అంశాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడన్నారు. ప్రతిపక్షం అభివృద్ధిని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. వైసిపి 175 స్థానాలకు 175 స్థానాలు అని చివరికి 11 స్థానాలకు మిగిలిపోయిందని ప్రజలు ఇంత ఘోరంగా మీకు బుద్ధి చెప్పినా ఇంకా మార్పు రాదా అని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆలూరు నియోజకవర్గం లో అన్ని మండలాల నుండి నాయకులు కార్యకర్తలు ఈ మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకార మహోత్స వానికి ఎంత పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేసి వైకుంఠం కుటుంబం పై ఇంత పెద్ద ఎత్తున ఆదరణ అభిమానాలు చూపినందుకు తెలుగుదేశం ప్రతి కుటుంబ సభ్యునికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వైకుంఠం దంపతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# టైక్వాండోలో మెరిసిన కర్నూలు విద్యార్థులు

**: పతక విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్**



**కర్నూలు, హాస్పిటల్ వంబర్ 10 ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ టైక్వాండో పోటీల్లో పతకాలు సాధించిన కర్నూలు విద్యార్థులను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో అభినందించారు. కడప జిల్లా రైల్వే కోడూరులో నిర్వహించిన అండర్19 విభాగంలో సుగందిని వెండి, ఇంద్రాణి కాంస్య పతకాలు గెలుచుకోగా, ఏలూరులో నిర్వహించిన అండర్17 విభాగంలో లేఖ్యశ్రీ చందన వెండి, నక్షత్ర కాంస్య, బాలుర విభాగంలో రేవంత్ కాంస్య పతకాన్ని సాధించారు. పిల్లల ప్రతిభను మెరుగుపరిచిన కోచ్ షబ్బీర్ హుస్సేన్ సేవలను కలెక్టర్ ప్రశంసించారు. బాలికలకు టైక్వాండో వంటి క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి," అని సిరి అన్నారు. కార్యక్రమం లో నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, డీఎస్డీఓ భూపతిరావు, సెక్రటరీలు రాఘవేంద్ర, కృష్ణ పాల్గొన్నారు.

# 87వ విశ్వశాంతి యాగానికి భక్తుడు విరాళం



**ఎమ్మిగనూరు. నవంబర్ 10ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని మసీదుపురం గ్రామానికి చెందిన శ్రీ నరసింహస్వామి ట్రేడర్స్ అధినేత కురువ శివలింగప్ప ఎమ్మిగనూరులో జరుగుతున్న 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్స వానికి రూ 11115 రూపాయలను విరాళంగా అందజేశారు. విరాళం ఇచ్చిన భక్తుడు శివలింగప్పను శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ చేతులతో శాలువా ఫల పుష్ప మంత్రాక్షించలిచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శివలింగప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు. విశ్వశాంతి కోసం చేపట్టే ఈ యాగంలో ప్రతి ఒక్కరు పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 24వ వార్డులో బివి విస్తృత పర్యటన.



**ఎమ్మిగనూరు రూరల్ నవంబర్ 10 ప్రభాతవార్త :** పట్టణము 24వ వార్డులో బివి జయ నాగేశ్వర్ రెడ్డి విశ్రుత పర్యటన నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా బివి మాట్లాడుతూ వార్డు, వార్డులో తిరుగుతూ ప్రజల సమస్య తెలుసుకొని, కూటమి ప్రభుత్వంలో పెన్షన్లు, సూపర్ సిక్స్ సూపర్ హిట్, రైతులకు యూరియా, అన్నదాత సుఖీభవ, మొదలగు పట్టణంలో అధికారులను డ్రైనేజీ, వాటర్, విద్యుత్ అంతరాయ సమస్య లేకుండా చూడాలని అలాగే కూటమి ప్రభుత్వంలో అన్ని సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా అందుతున్నాయని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు10 ,ప్రభాతవార్త**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)సోమవారంనాడు నక్షత్ర ఎడ్యుకేషనల్ సొసైటి, నెల్లూరు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాగణపతిం, శివుడు పరమశమున తాండవమాడేను, శివాష్టకం, తదితర గీతాలకు అష్టకాలకు విజయహర్షిని, మానస, భావజ్ఞ తదితరులు నృత్య ప్రదర్శన చేసారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ, బుర్రకథ, సం ప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.. : జిల్లా ఎస్పీ

**నంద్యాల నవంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 111 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత



గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఫిర్యాదులలో కొన్ని.... 1). నా కుమార్తెకు నందికొట్కూరు ప్రభుత్వ హాస్పిటల్ లో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని పగడం. చంద్రశేఖర్ మరియు దుద్యాల . అన్వర్ లు 03 లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని నందికొట్కూర్ టౌన్ కు చెందిన పర్వతం శేషన్న జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు

# నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలి

**: రీ ఓపెన్ కేసులు ఉండకూడదు జిల్లా కలెక్టర్**

**కర్నూలు, నవంబర్ 10 ప్రభాతవార్త:** పిజిఆర్ఎస్లో (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్) నమోదైన అర్జీలను నిర్ణీత గడువులోపే పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం జరగకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జరిగిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా ఫిర్యాదుల పరిష్కార స్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పబ్లిక్ హెల్త్ విభాగంలో రీ ఓపెన్ కేసులు 50 శాతం ఉన్నాయని గుర్తించి, ఇకపై రీ ఓపెన్ కేసులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని అర్జీల పరిష్కార ప్రక్రియను ఆడిట్ చేయాలని, పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, డి.ఎం.హెచ్.ఓ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల్లో పెండింగ్లో ఉన్న ఆడిట్లను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అలాగే అర్జిదారులతో స్వయంగా మాట్లాడి వారికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని, పరిష్కరించిన కేసులను పిజిఆర్ఎస్ లాగిన్లో సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 5, కర్నూలు ఆర్డీఓ వద్ద 9, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 3, కలెక్టరేట్ ఏవో వద్ద 2, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వద్ద 2, సివిల్ సప్లైస్ వద్ద 2, అలాగే పంచాయతీ రాజ్, డి.ఆర్.డి.ఏ పిడి, ఏపిఐఐసి జెడ్ఎంల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున




పెండింగ్లో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఇవన్నీ బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా వెంటనే పరిష్కరించాల్సి ఉందిగా సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారు

**– ఈనెల 12న చేపట్టే ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**

**హొళగుంద, నవంబరు10, ప్రభాతవార్త;** రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ మేరకు సోమవారం మండలకేంద్రమైన హొళగుందలోని బస్టాండులో వైకాపా మండల కన్వీనర్ షఫీవుల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాన్ని వైకాపా నాయకులు, కార్యకర్తలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి నిరుపేదలకు మేలు జరిగేవిధంగా 17 మెడికల్ కళాశాలలను శంకుస్థాపన చేసి, ఐదు మెడికల్ కాలేజీలను ప్రారంభించాడన్నారు. మిగిలిన 12 మెడికల్ కాలేజీలు 80 శాతం పూర్తి అయ్యాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని ఎమ్మెల్యే మండిపడ్డారు. పేదలకు మేలు జరగాలన్నా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధీనంలోనే



ఉండాలన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ తేదేపా నాయకుల బినామీలకు కట్టుబెడుతుందని ఆరోపించారు. అలాగే హొళగుంద నుంచి ధణాపురం రోడ్డు మోకాళ్ల లోతు గుంతలు పడి అధ్వానంగా ఉందన్నారు. ఇక్కడున్న ప్రజలు, ఆర్టీసీ డ్రైవర్లు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలాసార్లు ఆర్టీసీ అధికారులకు చెప్పినా ధర్నాలు చేసినా, కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఆలూరులో ఈనెల 12వ తేదీన జరిగే వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమ ర్యాలీకి పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంతకముందు ఎమ్మెల్యేను వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె.గిరి, ఎంపీపీ నూర్జాన్ తనయుడు ఇషా, నాయకులు కోగిలతోట శేషప్ప, హనుమప్ప, జెండె సిద్ధ, కాకి పక్కిరప్ప, వెంకటేష్, మల్లయ్య, రమేష్, వెంకటేష్, వందవాగిలి శేషప్ప, గోవిందు, చిన్నహ్యాట మల్లికార్జున, పెద్దహ్యాట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, నవంబర్ 10, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఆదర్శపాఠశాలను సోమవారం ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆయన విద్యార్థులకు భోజనం వడ్డించారు. అనంతరం డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రిన్సిపల్ రమేష్పై అసహనం వ్యక్తం చేశారు. మద్యాహ్న భోజనం మెనూ ప్రతిరోజూ ఒకటే కాకుండా, రోజు కొక విధంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని, అయితే ఇక్కడ నిర్వాహణ లోపం కనపడుతుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. అనంతరం ఆయన విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధిక శాతం విద్యార్థులు ఇంటి నుండి తెచ్చుకున్న అన్నం తినడాన్ని గమనించారు. ఎందుకు ఇంటి నుండి టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటారని ఎమ్మెల్యే విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. అనంతరం గిత్త ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వసతి గృహంలో రికార్డుల నిర్వాహణ సరిగా లేకపోవడం, బాలికల హాజరు కూడా ఇష్టారాజ్యంగా నమోదు చేస్తుడంతో వార్డెన్పై ఆయన



ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏపిసికి ఫోన్లో ఫిర్యాదు చేశారు. అదే విధంగా ఇటీవల హాస్టల్ నుండి ఇంటర్ విద్యార్థిని బయటకు వెల్లడం, ఆపై ఆత్మహత్యా యత్నానికి పాల్పడడంపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆయన వివిధ శాఖల అధికారులతో మండల అభివృద్ధి, ఆయా గ్రామాల్లో నెలకొన్న వివిధ రకాల సమస్యలు, పిజిఆర్కు లబ్దిదారుల నుండి వచ్చిన సమస్యలపై ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహిచారు. ముందుగా ఆయన మండ్లెం, జూపాడుబంగ్లా, తరిగోపుల, పోతులపాడు గ్రామాల్లో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజే శారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, 80. బన్నూరు సొసైటీ చైర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్రెడ్డి, క్లస్టర్ కో ఆర్డినేటర్ గిరీశ్వరరెడ్డి, డిసిసి చైర్మెన్ కట్టా పరమేశ్వం రెడ్డి, ఉశేనయ్యా, జంగాల పెద్దన్న, హనుమంతరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో పోటెత్తిన భక్త జనసందోహం



**మహానంది, నవంబరు 10, ప్రభాతవార్తః** మహానందిలో భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో వివిధ జిల్లాల నుండి భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకొని దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధులు తెల్లవారు జాము నుండి ప్రత్యే క ఏర్పాట్లు చేశారు. కోనేరులో పుణ్యస్నానాలు అచరించిన అనంతరం ప్రత్యేక క్యూలైన్ల ద్వారా భక్తులు ఆలయంలోకి ప్రవేశించి కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లను దర్శించుకున్నారు. అలాగే భక్తుల కోసం నిరంతరాయంగా దేవస్థానం వారు అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే సామూహిక అభిషేకాలు కార్తీకనోములు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సూపరింటెండెంట్లు శశిధర్రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, జగదీశ్వర్రెడ్డి, శంకర్రెడ్డి, తదితరులు పర్యవేక్షించారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి



**కర్నూలు నవంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని జిల్లాకు విచ్చేసిన మంత్రి నారా లోకేష్కు ఏఐటీయూసీ అనుబంధ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. రామకృష్ణ శనివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రద్దుతో... నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు ప్రభుత్వం, కార్మికశాఖ ద్వారా పొందాల్సి న ప్రయోజనాలకు దూరమయ్యారన్నారు. గతంలో సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు పొందిన కార్మికులకు ప్రమాద బీమా, ఆర్థిక సాయం అందేవని నారా లోకేష్కు ఆయన వివరించారు. ఎన్నికల ముందు ప్రచారంలో భవన నిర్మాణ కార్మికులకు తమ ప్రభుత్వం వస్తే సంక్షేమ బోర్డును పునరుద్ధరించి.. పెండిరగ్లో ఉన్న క్లైమ్లన్నింటిని పరిష్కరిస్తామని ఇచ్చారని. డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ బోర్డుకు కోటి రూపాయిలు జమ చేయాలని మంత్రిని రామకృష్ణ కోరారు.

# 87వ విశ్వశాంతి మహా యాగంలో బుట్టా దంపతులు.

**ఎమ్మిగనూరు రూరల్ నవంబర్ 10 ప్రభాతవార్త :** పట్టణంలోని వివర్స్ కాలనీ గ్రౌండ్ లో జరిగే శ్రీ కృష్ణ కాలచక్రం 87వ విశ్వశాంతి మహాయాగములో పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక దంపతులు పాల్గొన్నారు. సోమవారం బుట్టా దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని యజ్ఞశాలలో, అతిరుద్ర హోమం, సుదర్శన, సాహితి, ఏకాదశి రుద్ర హోమంలో పాల్గొని పూజలు చేసి శ్రీకృష్ణ స్వరూప నంద స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సంతోషంగా ఉండాలని, అలాగే ఈ యాగం ఎమ్మిగనూరులో నిర్వహించడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగశప్ప, మహిళా అధ్యక్షురాలు లతారెడ్డి, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి సావిత్రమ్మ, మాజీ కౌన్సిలర్ మధుబాబు, చేనేత మల్లి, పట్టణ కార్యదర్శి క్రరే రాముడు, జెరు బండి రఘువీర్, భక్తాధులు తదితరులు పాల్గొన్నారు.

